# స్పీడు బ్రేకర్స్

రామం మాస్టారికి బదిలీ అయింది. ఊరొదిలి కొత్త చోటికి వచ్చారు. ఒకటి రెండు రోజులు అంతా తిరగవలసి వచ్చినా ఓ చిన్న ఇల్లు బాగానే దొరికింది. ఆ ఇంటి ఆసామీ షష్టిపూర్తి అయినవాడు. ఎవరూ దగ్గరలేరు. అందుకే అంత పెద్ద ఇంట్లో తను, ముసలిది మాత్రమే ఉండడంతో, సగం వాటా రామానికి ఇచ్చారు. అద్దెతో బాటు కాస్త మనుషులతోడు ఉంటుంది గదా అని. ఓ గది, వసారా, వంటగదీ రామానికి ఇచ్చారు.

కొత్తగా పెళ్ళయింది. మొదటిసారిగా ఉన్న ఊరొదిలి వచ్చాడు. తొలిసారిగా వేరింటికాపరానికి నాంది పలుకుతున్నాడు. భయం భయంగా ఉంటున్న ఈ జంటకి ‘‘నాయినా! మేమున్నాముగా! మీరు దేనికీ మొహమాటపడకండి. ఏం కావలసినా అడగండి. మీ జంటకి మా జంట తోడు’’ అన్నాడా ఆసామి. రామం దంపతులు ఎంతో ఆనందించారు. స్కూల్లో పిల్లల సాయంతో ఇల్లంతా సర్దారు. వీధి వరండా తలుపు దగ్గర, ‘స్వీట్ హోమ్’ అని చక్కటి బొమ్మ వ్రేలాడేశాడు రామం. ముసలాయనతో ఆ ముచ్చటా, ఈ ముచ్చటా చెబుతూ రామం ‘‘మా కెవరున్నారండీ ఇక్కడ. మీరే మాకింక తల్లీ, తండ్రీ’’ అంటూ ఆ దంపతులకు కృతజ్ఞత చూపాడు. అప్పటికే సీత విసిగిపోయింది. తమ వెనక వెనకే వస్తూ, కాలికి బంధాల్లా అడగకపోయినా అన్నిటికీ సలహాలిస్తూ తిరుగుతూ, వాళ్ళ వాళ్ళ పాత జ్ఞాపకాలు, గొప్పతనాలు పురాణంలా చెబుతూంటే మరి మంటగా ఉండదూ! దానికి తోడు రామం ఇహమీరే మాకు తల్లీ తండ్రీ అంటూ దీర్ఘాలు తీసేసరికి పాదరసంలా బరామీటర్ పైకి పొంగిపోయింది సీతలో వేడి కోపం! ఆ ముసలాళ్ళు అలా వెళ్ళగానే అందుకుంది.. ‘ఏమిటీ ఆ ఇద్దరినీ అంతగా పొగిడేస్తున్నారు. మీ కంటికి వాళ్ళు తల్లీ—తండ్రీలా కనిపించినా, నాకు మాత్రం అత్త మావయ్యకారు.. కాకూడదు తెలిసిందా?’

‘‘పాపం ఇల్లు ఇచ్చారు. వాళ్ళకీ ఎవరూ దగ్గరలేరు. అందుకని మనమీద అంత ఆపేక్ష



చూపించారు. దానికి ఆ మాత్రం ప్రేమగా మాట్లడడంలో తప్పేముందోయ్’’.

‘‘అబ్బే ఏమీ తప్పులేదు. ఇన్నాళ్ళూ ఆ ఇంట్లో మనవి దొంగ బ్రతుకులేగదా! ఓ సరదాలేదు, మాటా, మంతీలేదు. ఇప్పుడైనా హాయిగా ఉండవచ్చనుకుంటే.. మీరా ముసలాళ్ళని ఆహా! మీరు అచ్చు పార్వతీ పరమేశ్వరుల్లా ఉన్నారు. మిమ్మల్ని చూస్తూంటే మా అమ్మ నాన్న గుర్తుకొస్తున్నారు అంటూ నెత్తినెక్కించుకుంటున్నారు. కర్మ... కర్మ’’ బాధంతా భళ్ళున కక్కేసింది సీత.

‘‘సారీ సీత! ఆ దృష్టే లేదు సుమా నాకు. అయినా ఇక్కడ మనకే అడ్డూ లేదుగదా! ఇహ చూసుకో... మన ప్రేమ కట్టలు తెంచేసుకుని పరవళ్ళు త్రొక్కుతూ ప్రవహించేస్తుంది. లలలా లలలా అంటూ సంగీతాలు పాడిస్తుంది. తకధిన తకధిన తద్దిన తద్దినతోమంటూ ఎగిరి గెంతులేయిస్తుంది’’

‘‘ఏమిటీ ఎగరడం— ఆ ముసలాళ్ళిద్దరి చూపులూ మనమీదే— ఏ చాటుగానో చూస్తూనే ఉంటారు. ముందా కిటికీ తలుపు మూసేసి రండి— పుణ్యముంటుంది’’అంటూ తనే అతని భుజాలు పట్టుకుని ఎగరడం మాన్పించి— కిటికీ

గౌతమ

లోంచి ఓ సారిలోపలివైపు అటు ఇటూ చూసి తలుపు మూసేసింది.

"హే సీతే!" అన్నాడు నాటకం ఫక్కీలో రామం!

"అదేమిటి? ఇప్పటి దాకా బాగానే ఉన్నారు..."

"దేవీ! ప్రియా! సీతా! నువ్వే నా ఈ మండే యవ్వనానికి చల్లని వెన్నెల వెలుగైపోవాలి. వారున్నారు, వీరున్నారేమోననే భయాలు నలిగి నాశనమైపోవాలి. దివినుండి స్వర్గం దిగిరావాలి. కాలగతి కాళ్ళు విరగాలి. పగలూ, రాత్రి



ఒకటైపోవాలి" లెక్చర్ ప్రారంభించాడు కవితా ధోరణిలో రామం. "అయినట్లే ఇంక" నెత్తిమీద చేయి పెట్టుకుని చతికిలబడిపోయింది సీత దీనంగా చూస్తూ.

"స్వామీ! నా ప్రాణనాధా... మీరీ ఊరొచ్చింది స్కూల్లో పంతులుగిరీ వెలగబెట్టడానికి, దానికే మీకు సర్కారు వారు జీతం ఇస్తున్నారు. ఆ జీతమే మన జీవితానికి శ్రీరామ రక్ష. నెలపొడుగునా పగలూ రాత్రీ తెలీకుండా ప్రేమాయణం సాగిస్తే.. మీ తండ్రి వంటి ఈ ఇంటి ఆసామీ మొదటి తేదీనే గది ముందు నిలబడతాడు. ఏదయ్యా నా ఇంటి అద్దె అంటూ నిలేస్తాడు. కొట్టువాడు కొట్టవస్తాడు. పాలవాడు పంచె బిగిస్తాడు. ఇంతమంది ఇంటిమీద కెగబడితే స్వామీ, మీ ప్రేమాయణం కాస్తా ప్రళయాంతకం కాగలదు. తస్మాత్ జాగ్రత్త!" అంటూ కౌంటర్ కొట్టింది. సీత చెప్పింది నాకు తెలియంది కాదుగా! "ఆ! అందాకా వచ్చాక చూద్దాంలే!"- అనుకున్నాడు. ఏది ఏమైనా టైమ్ వేస్ట్ చేయకూడదు. ముఖ్యంగా ఈ మొదటి రాత్రి... అనుకుంటూ ఓ సంచీ తీసుకుని వీధిలోకి బయలు దేరాడు.

"చూడు— దేవీ! నేను తిరిగి వచ్చేసరికి వంటా, వార్పూ అంటూ వంటింట్లోనే కూర్చోకు. పనులన్నీ చేసేసుకుని ప్రణయసుందరివై స్వాగతం పలకాలి తెలిసిందా!" అంటూ వీధిలోకి పరుగెత్తాడు.

బజారులో పళ్ళు, ఫలహారాలు కొన్నాడు. అగరవత్తులు కొన్నాడు. మల్లెపూలు కొన్నాడు. రుఝ్ముంటూ ఇంటికి తిరిగి వచ్చాడు హుషారుగా.

సావిట్లో సీత, ఆమె కెదురుగా ఇంటామె — అదే తన తల్లివంటి పెద్దమ్మ కూర్చుని ఉన్నారు. మామ్మగారు చెబుతున్నది శ్రద్ధగా వింటూ, నవ్వుకుంటూ కులాసాగా తీరిగ్గా కబుర్లు చెప్పుకుంటున్నారిద్దరూ. రామం రావడం చూసింది సీత.

"అదిగో వారొచ్చేశారు" అంది సీత.. కూర్చున్న చోటునుంచి లేస్తూ. 'నమస్కారం బామ్మగారూ', అన్నాడు రామం.

"ఏం నాయనా, వచ్చావా? చూడు... కొంచెం చీకటి పడకుండానే ఇంటికి వస్తూండాలయ్యా! చిన్న పిల్లగదా!" అంది బామ్మగారు. పెద్దలంటే మీకున్న భక్తీ గౌరవం, ఈ కాలం వాళ్ళల్లో ఎక్కడా కనిపించవు. పేరుకు తగ్గట్లు సీతారాములే మీ ఇద్దరూ!"

"అల్లాగనకండి బామ్మగారూ! నాకు భయం ఏ వనవాసాలైనా చేయాలంటే"

"చమత్కారివే.. ఏమో నమకున్నా. మా ఆయనా అంతే— అబ్బో ఎంత చిలిపిగా మాట్లాడేవారో చిన్నప్పుడు. అప్పట్లో పెళ్ళిళ్ల పదేళ్ళకేగదా! పదహారో ఏటే కాపరానికి వచ్చేశానా యెమరి! ఆ మాటా, ఓసారి ఏమయిందనుకున్నావ్ సీతా"

తన మాటలు ఎవరూ వినడంలేదని గ్రహించింది బామ్మగారు.

"అదేంట్రా! అల్లా బొమ్మల్లా నిలబడిపోయారిద్దరూ— కూర్చోండి.. ఆ ఏం చెబుతున్నాను. మరే ఆ మాటా ఓ రోజున.."

"ఇప్పుడే వస్తాను బామ్మగారూ" అంటూ రామం లోపలిగదిలోకి జారిపోయాడు. సీతకి ఏం చేయాలో తోచలేదు. బామ్మగారు తిరిగి తన కథ మొదలు పెట్టబోయారు.

"ఆ! పిలిచారా! వస్తున్నా..." అంటూ గదివైపు చూసింది.

"పిలుస్తున్నారు బామ్మగారూ— వస్తా..." నంటూ బామ్మగారివైపైనా చూడకుండా తను కూడా గదిలోకి దూరిపోయింది.

రామం తినేసేటంత కోపంగా సీతవైపు చూశాడు.

"ఏం చేయనండి. పెద్దావిడగదా! ఎల్లా పొమ్మనేది?"

"ఎందుకు పొమ్మంటావ్! ఇద్దరూ పురాణం మొదలు పెట్టారు. చెప్పి చెప్పి వెళ్ళా గదా! నేను వచ్చేసరికి రడీగా పనులన్నీ తెముల్చుకుని ఉండాలని..."

"తప్పు తప్పు" వారినేమీ అనకూడదు. మీ తల్లివంటావిడ అన్నారుగా బామ్మగార్ని"

"ఆ! అన్నాను. అంటే ఇహ పగలూ, రాత్రీ తీరిగ్గా కూర్చుని, ఆమె చిన్ననాటి ముచ్చట్లన్నీ వింటూ చప్పట్లు కొట్టమన్నానా? వీల్లేదు.... సాయంత్రం 6 అయిందంటే వీధి తలుపులు మూసేయవలసిందే ఇక"

"మీరింటికి రాకపోయినానా?"

"వాళ్లే తెలివి. స్కూలు వదలగానే వచ్చి వాలిపోతాడు ఈ వస్తాడు— కాదు ఉస్తాడు!"

"ఓ కాగితం కలం తీసుకో"

"ఎందుకు?" అంది సీత. ఇంతలో హాల్లోనే ఉన్న బామ్మగారు.

"నాయనా, అమ్మాయి" అంటూ పిలిచింది. సీత వెళ్ళబోయింది. రామం ఆమెను గట్టిగా పట్టేసుకున్నాడు కదలకుండా. ఏదో చెప్పబోయింది సీత. నోరు నొక్కేశాడు. "ఉష్— ఏం మాట్లాడకు" అన్నట్లు కళ్ళతో సౌంజ్ఞ చేశాడు. అతని చేతిని మూతిమీంచి తీస్తూ

"బాగుండదండీ— బామ్మగారు!... వెళ్ళనీండి! ఇప్పుడే వచ్చేస్తా పంపేసి... అంటూ విదిలించుకుంది. రామం కోపంగా అక్కడున్న పాత పందిరి మంచంమీదకెగిరి కూర్చున్నాడు. ఆ మంచం కీచుకీచుమంది. బయట బామ్మగారా శబ్దానికి గతుక్కుమని అనుమానంగా చూశారు. కాని ఇంతలోనే సీత బయటకు రావడం చూసి బామ్మగారు తన్నుతాను సర్దుకుంది. 'ఏమిటమ్మా ఆ చప్పుడు' అని అడిగేసింది నవ్వుతూ.

"మీరిచ్చిన పందిరి పట్టెమంచమే! పాత అలవాటనుకుంటా— పాట పాడింది మావారు కూర్చోగానే" అంటూ కలకలనవ్వింది సీత.

బామ్మగారు కూడా గట్టిగా తన బోసినోటితోనే నవ్వేశారు.

"అబ్బో! ఆ మంచమా? ఆ మంచానికి ఓ పెద్ద కథఉంది. తెల్సా?" అంటూ దీర్ఘాలు తీసేసరికి— చచ్చా(నా దేవుడా ఆ మంచం కథ మొదలుపెట్టరు గదా ఈ బామ్మగారనుకుంది. ఇంతలో గదిలో ఉన్న రామం "ఇదిగో విన్నే" అంటూ పిలిచారు.

"ఆ వస్తున్నా.. ఏమిటీ" అడిగింది సీత.

"ఏమిటోయ్ బామ్మగారిని పాపం ఇంటికి వెళ్ళనివ్వవా యేం? ఇంట్లో పెద్దాయన ఏమనుకుంటారోనన్న భయమైనా లేదేం నీకు"

"చూశారా బామ్మగారూ.. మిమ్మల్ని నేనేదో కట్టి పడేశానట! ఎల్లా తిడుతున్నారో!"

"ఏమిటి నేను తిట్టానా.. నిన్ను నేను తిట్టానా? ఏమిటి తిట్టావో ఓ తిట్టు చెప్పు" అంటూ బయటికి వచ్చాడు రామం.

"ఇంకా ఏమని తిట్టాలేం? అయినవాళ్ళందరినీ వదులుకుని వచ్చాననేగా మీకా అలుసు! మీరు తిట్టినా కొట్టినా..." ఏడుపు మొహం పెట్టింది సీత.

"అదే అదే వద్దంటున్నా. ఎందుకామూతి ముడుపు! ఏమన్నానని. మగాడు ఇంటికి వచ్చేటప్పటికి...కాళ్ళేకడుక్కుంటాడో, మొహమే కడుక్కుంటాడో... స్నానమే చేస్తాడో..."

"దాడ్లో గోలెంనిండా నీళ్ళున్నాయి కాదేమిటి— ఏం కడుక్కుంటారో కడుక్కోకూడదా! దానికే ఇంత కసురుకోవాలా?"

"ఇదీ కసురుకోవడమేనా? స్కూల్లో రోజంతా వాగి వాగి వచ్చామగదా! రాగానే ఓ కప్పు టీ ఇవ్వాలని బుద్ధీ జ్ఞానం ఉన్నాయా నీకు. బామ్మగారికేం! బోలెడు కథలు చెబుతారు. అవి వింటూంటే నీ కడుపు నిండిపోతుంటుంది.



## జలపుష్ప ప్రపంచం

**ఉత్తర అమెరికాలోని సాలమన్ ఈల్ 4800—6000 కి.మీ సముద్రంలో ఈదుకుంటూ నదీ జలాలలోనికి ప్రవేశించి మరీ గుడ్లు పెడతాయి. అవి అక్కడే పొదగబడి తిరిగి సముద్రంలోనికే తేబడతాయి.**

ఎటొచ్చీ నాకేగా?"

"అదా మీకు కడుపు మంట! ఏదో వంటరిగా ఉన్నానని.. చిన్నదాన్నని— వచ్చారు బామ్మగారు. ఇంట్లో పనేమీ లేక గాదు. పెద్దాయన్ని మరచీ కాదు. కదండీ బామ్మగారూ!" అంటూ ఆమె వైపు తిరిగి అడిగింది సీత. "అది కాదు బాబూ!" బామ్మగారేదో సర్దిచెప్పబోయారు.

"అల్లా వెనకేసుకుని రాకండి బామ్మగారూ! చిన్నదట. బామ్మగారి మొహం చూసిగాని.. లేకపోతే...

"ఊ లేకపోతే ఏం చేస్తారు? కొడతారా? తన్ని తరిమేస్తారా?"

"అదే అదే మాటకి మాట... అదేనాకు మహామంట"

"దాడ్లో నీళ్ళున్నాయి...."

"ఆహా... వంటింట్లో నిప్పులూ ఉన్నాయ్"

"నాయినా రామం... అమ్మాయి సీత.. ఏమిట్రా మీ తగవు..."

"మీరుండండి బామ్మగారూ! మొక్కై వంగనిది మానై వంగుతుందా? ఈ రోజు తేలిపోవాలి" అని బామ్మగారిని పక్కకి లాగి, సీత ముందునిలిచాడు రామం.

"మీరు వెళ్ళండి బామ్మగారు" అన్నాడు బామ్మగారితో, వెనక్కి నెట్టుతూ

"వీల్లేదు మీరుండండి బామ్మగారూ" అంటూ సీత ఆమెను ముందుకు లాగింది. "ఏమిటట మీరు తేల్చేది."

"ఏమిటా! ఇప్పుడే చెబుతా" అంటూ సీత చేయి పట్టుకుని బర బర గదిలోకి లాగేసి గది తలుపులు ధవాల్న మూసేశాడు.

బామ్మగారు గతుక్కుమన్నారు. కొయ్యబారి నిలబడిపోయిందక్కడే! తన వీపు మీద ఏదో బరువుగా ఆనేసరికి భయంగా అటు తిరిగింది. నవ్వుతున్న ముసలాయన మొహం కనిపించిందామెకు. ఆయన ఇక్కడ జరుగుతున్న తతంగాన్ని తన ఈజీ చైర్లో పడుకుని చూస్తూనే ఉన్నాడు— భగవద్గీత తెరిచిపట్టుకున్నా—

"ఏమిటండీ ఈ ఇద్దరూ ఇల్లా కయ్‌బుయ్ మంటూ"

"అదంతేలే నువ్వు ఇంట్లోకి రా.. నీకేమన్నా బుద్ధుందా? వాళ్ళు కొత్తగా పెళ్ళయిన వాళ్ళు.. మధ్యలో నువ్వేమిటి పానకంలో పుడకలా... ఆ రోజుల్లో నువ్వేం చేశావో మరిచిపోతే ఎల్లా— చీకటి పడితే చాలు ఎవరు పిలిచినా వినిపించుకునేదానివి గదా? అదంతేలే రారా కాళ్ళు పీకుతున్నాయ్ అందుకే అంటారు.


"ఊ పదండి.. పిసుకుతా చేసేదేముందింక" అంటూ వెళ్తూ, ఓసారి మూసిన గది వైపు చూసింది 'ఓరి వీళ్ళ చోద్యం మండ దానికే ఎంత రాద్ధాంతం చేశారు?" అంటూ వెళ్ళిపోయింది ముసలాయనతో "ఆలుమగల కయ్యమెంత? అత్తమామల మంచి ఎంత?" అంటూ వెళ్ళాడు పెద్దాయన!

ముసలి వాళ్ళిద్దరూ వెళ్ళడం కిటికీ సందులోంచి చూశారు రామం, సీత జంటగా! ఒకరినొకరు చూసుకుని నవ్వుకున్నారు. రామం పరుగులాంటి నడకతో వచ్చి వీధి వాకిలి తలుపు గడియ పెట్టేశాడు. గదిలోకి దూకాడు: కుర్చీలో ఓ రాజులా పోజుపెట్టి కూర్చున్నాడు. కూనిరాగాలు తీస్తూ తను భజారునుంచి తెచ్చిన పొట్లాలు అందుకున్నాడు.

"మహారాణీ వారికి ఘనస్వాగతం.. ఇటు దయచేయండి..."

"చిత్తం మహాప్రభూ! ఏమిటో ఆజ్ఞ"

"పందిరి మంచం..."





## పళ్ళుతినే నక్కలు

అమెరికాలో చాలా ఘామూలుగా తిరిగే నక్కలు '(గేఫాక్స్' లేక '(టీ ఫాక్స్' అంటారు. ఇవి మాంసముతో బాటుగా అడవి(దాక్ష మరియు చె(రిస్ పళ్ళు తింటాయి.

ఇవి చెట్లు ఎక్కటానికి వాడియైన గోళ్ళు సహకరిస్తాయి. ఇవి కోతుల్లా ఒక చెట్టుమీదనుంచి మరో చెట్టుమీదికి దూకగలవు.

విచి(తంగా లేదూ.

''బాబోయ్ ఆ మంచమా! సంగీత సాధనతో సరి మన పని...కీచ్ కీచుమంటూ—

''మరి హంసతూలికా తల్పమమర్చండి దేవీ''

సీత గదిలో అటు ఇటు చూసింది. మూలవున్న చాపచుట్ట తెచ్చినేల మీదపరిచింది'' (పభువులకు ఇదే పట్టెమంచం, హంసతూలికా తల్పం''

''మరి ఫోమ్ బెడ్డో!''

''చిరిగిన బొంతైనా మెత్తగా ఉంది.. అమర్చెద గాక!'' అంటూ బొంతపరిచింది. వెంటనే తన చీర మడతపెట్టి ''దానిపై ఇదిగో ఈ రత్న కంబళి కాశ్మీర్ నుంచి వచ్చింది— అలంకరించుదునా (పభూ!''

''హా (పియా! ధన్యుణ్ణి... మరి తలదిండు...''

''చెక్కపీటే గతి స్వామీ (పస్తుతానికి'' పీట తెచ్చింది.. పాత బట్టల మూట తెచ్చి పీట నాకు, మూట 'మీకు'' అంది. అయ్యవారికి అన్నీ అమర్చడమయింది... (పభూ మరేమి ఆజ్ఞ సెలవివ్వండి''

రామం పరిచిన బొంతని, పక్కని పరిశీలించి చూశాడు.

''ఔ! శభాష్ దేవీ— శభాష్'' అంటూ పొట్లం విప్పాడు ఇన్ని మల్లెపూలు ఆ బొంతమీద జల్లాడు. చేతిలోకి ఓ దండ తీసుకున్నాడు. కసిదీరా ఓసారి వాసన పీల్చాడు. 'హా' అంటూ ఆనందించాడు. ''(పియతమా! నీ నీలికురులలో ఈ తెల్లమల్లెల గుబాళింపు.. ఎంత మురిపించునో గదా!'' అంటూ ఆ దండ పెట్టి— ఇప్పుడు గదా నీ సుకుమార సుగంధ సౌందర్య సౌలభ్యం...'' అంటూ ఏదో అనబోతూంటే... 'మహారాజా' ఆ అందం చూసుకొనుటకు నిలువుటద్దమువలె తామే నిలవవలె! ఈ దీనురాలి ముఖ సౌందర్యం మీ కనుపాపలే కనబరచవలె...'' అంది సీత. రామం అటు ఇటు గోడలన్నీ చూశాడు. అద్దం కనిపించలేదు... కాలెండరు మా(తం ఉందక్కడ. మరోనెలలో 24వ తేదీని.

''నెలతప్పవలె— నిలువుటద్దము రావలె ఈ ఇంటి మహారాజు, సర్కారువారి సర్వెంటుగదా!... ఇదిగో మహారాణి వారికి మల్లెల గుబాళింపుతో బాటు అగరు ధూపం'' అంటూ అగరు వత్తులు వెలిగించాడు. ఎక్కడ పెట్టాడో అర్థంగాదు చివరికి తను తెచ్చిన అరటి పళ్ళలో ఒకదానికి వాటిని గుచ్చాడు.

''ముసలి కంపు ముసిరిన ఈ గదిలో పడుచుదనపు పరిమళాలు నిండాలి.. దేవీ బంగారు పళ్ళెము, వెండి గ్లాసు ఏవీ, ఎక్కడ?''

''ఒక్క క్షణం. (పభు ఆజ్ఞ'' అంటూ సీత కూడా సామాన్లు వెదికి వెదికి ఓ స్టీలు పళ్ళెం తెచ్చి పెట్టింది అక్కడ. రామం తను తెచ్చిన పొట్లం విప్పి మిఠాయి, కారబ్బూంది, చేగోడీలు వేశాడందులో— ఒక్కొక్కటే వర్ణిస్తూ... గ్లాసులో మంచినీళ్ళు పోస్తూ రాణి ''పాలూ పాయసాలు'' అంటూ తనూ దీర్ఘం తీసింది.

''(పభూ! రా(తికి పళ్ళు ఫలహారాలేనా కడుపునింపడానికి?''

ఆ (పశ్నకి రామం సీతని పైనుంచి (కిందవరకూ పరీక్షగా చూస్తూ... ''ఔను మహారాణీ! కడుపునింపడానికే ఈ ఏర్పాట్లన్నీ...'' అన్నాడు కొంటెగా—

''(పభువులు కాస్త నోరుమూసుకుని ఈలోకం లోకి రావాలని మనవి. ఆహా! మీ వంటి పతిదేవుని (పసాదించిన ఆ పరమాత్మకి చేయెత్తి నమస్కరించాలి'' అంటూ రెండు చేతులూ పైకి ఎత్తి జోడించింది. మంచి సమయం అనుకుని రామం ఆమెను హఠాత్తుగా గట్టిగా కౌగిలిలో బిగించబోయాడు.

''ఆ...ఆ... ఆగరా! ఇంట్లో పనులు పూర్తి చేసుకున్నాక (పణయపర్వం (పారంభించాలి (పభూ! తొందరపడకూడదు''

''ఏమో! తొందరపడితే.. ఏమౌతుందేం? ఆలస్యం అమృతం విషయం అన్నాడు ఓ పెద్ద మనిషి'' అంటూ ఆమెను తన చేతుల్లో బిగించేశాడు. పాలు పొంగడం మొదలెట్టాయి కుంపటి మీద...

''అయ్యో.. వదలండి.. పాలు పొంగి పోయాయి చూశారా!''


''ఆ చూశాను. పాలపొంగు అంటే ఇదేమరి!'' అంటూ పాలగిన్నె దింప బోతున్న సీతని తిరిగి పట్టుకోబోయాడు. వీధి తలుపు చప్పుడయింది. గతుక్కుమన్నారు ఇద్దరూ!

''ఆ! మన తలుపు ఈ టైములో ఎవరు కొడతారు''అనుకుని మళ్ళీ సీతని గుండెలకు హత్తుకోబోయాడు. తిరిగి తలుపు చప్పుడయింది.

''ఏమండీ— వదలండీ— మనతలుపే ఎవరో కొడుతున్నారండీ— అబ్బ వదలండీ'' అంటూ సీత విదిలించుకుని, చీరకుచ్చెళ్ళు సరి చేసుకుని, తల సర్దుకుని వీధి తలుపులు తీసింది. రామం గదిలో ఊసూరుమని నిలబడిపోయాడు కసి కసీగా చూస్తూ!

తలుపులు తెరిచే సరికి రిక్షా వాడు కాబోలు ఓ పెట్టె, ఓ సంచి లోపలికి తెచ్చాడు..ఎవరివా అన్నట్లు సీత చూస్తుండగానే రామం తల్లి, తం(డి లోపలికి అడుగు పెట్టారు.

తెల్లబోయింది సీత.. ఇద్దరికీ నమస్కరించింది.



''ఏమండీ ఇలా రండి ఎవరు వచ్చారో చూశారా?'' అంది.

రామం చూశాడు ఆ ఇద్దరినీ. గబగబా బొంత తీసేసి, చాప చుట్టేసి, ఫలహారాలు పొట్లం కట్టేసి, అగరువత్తులు నేలకేసి రాసేశాడు. బయటకి వచ్చాడు.

''అదేమిటి నాన్నా, ఉత్తరమైనా వ్రాయకుండా...''

''అదేమిటి రా అబ్బీ! ఉన్నవాళ్ళని ఉన్నపళంగా వచ్చేయమని కబురు పంపావుగదరా! ఉత్తరం వ్రాసే వ్యవధి ఎక్కడేడిసింది?'' అన్నాడు తండ్రి.

''మీ స్నేహితుడు అదే గణపతి పాపం తన కూడా తీసుకు వచ్చాడు మమ్మల్ని గూడా'' అంది తల్లి.

''చెప్పాడు నీ ఇబ్బందులన్నీ అతడికీ ఇక్కడే ఉద్యోగం కావడం ఎంత మంచిదయిందో అనిపించింది'' అన్నాడు తండ్రి.

సీత ఇద్దరికీ కాళ్ళు కడుక్కొనేందుకు నీళ్ళు తెచ్చి ఇచ్చింది. నీకు ఇల్లు దొరికిందని అతడే చెప్పాడు. అతనే చెప్పి ఇప్పించాడటగా కొత్త కాపురం చిన్న పిల్లలం, మాకెవరున్నారిక్కడ మా అమ్మ నాన్నని వచ్చి ఓ నెలరోజులుండి వెళ్ళమనండి అన్నీ దగ్గరుండి చూసి వెళ్తారు అని చెప్పావటగదా! బ్రె నా! ఇన్నేళ్ళు వచ్చాయ్. ఇంకా చిన్న పిల్లలం అనుకుంటే ఎల్లాగరా!'' అంటూ తండ్రి నీళ్ళ చెంబు తీసుకుని కాళ్ళు కడుక్కొనేందుకు వెళ్ళాడు.

''ఏమిటో ఉన్న ఊరు కాదనుకుంటే ఇల్లాగే ఉంటాయ్. ఏం ఉద్యోగాలో ఏమిటో నేవచ్చేశాగా! మరేం భయంలేదులే సీతా'' అంటూ తల్లికూడా మరో చెంబు తీసుకుంది.

''ఏడీ ఆ అబ్బాయి?'' అన్నాడు తండ్రి తువ్వాలు అందుకుంటూ

''ఎవరు'' రామం అడిగాడు.

''అదేరా మమ్మల్ని తీసుకుని వచ్చాడుగదా— మీ స్నేహితుడు గణపతి''

''ఇదిగో వచ్చేస్తున్నా'' అంటూ లోపలికి వచ్చాడు గణపతి.

రామం అతనివైపు తినేసేలా చూశాడు.

''చాలా శ్రమపడ్డావోయ్ గణపతీ థాంక్స్''

''నా ఫ్రెండ్‌కి ఆ మాత్రం హెల్ప్ చేయకపోతే ఎల్లాగా ఏవమ్మా సీతమ్మా ఎల్లా ఉంది ఆ కొత్త ఇల్లు?''

''మహారాజులా ఉంది అన్నయ్యగారూ'' అంటూ వత్తి వత్తి పలికింది— ఆ నిర్వాకం తమరా బాబూ చేశారు— అన్నట్లు చూస్తూ— అత్త మామలని లోపలికి తీసుకువెళ్ళింది సీత— తను పెట్టె సంచి పట్టుకుని

రామం గణపతి వైపు చూస్తూ ''ఇదేం రోగం తమకు?'' అన్నాడు. గణపతి నవ్వాడు. ''మరీ ఒంటరితనం నీలో తుంటరితనాన్ని రెచ్చగొడుతుంది స్వామీ! దానితో ఆర్నెల్లు బాలింత— ఆర్నెల్లు చూలింత— సీతమ్మ కాపరం! తెలుగు పండితుడువి గదా! స్పీడ్ బ్రేకర్స్ అవసరమనిపించింది. అది మీ ఇద్దరికీ ఆరోగ్యమనిపించింది''

''చాల్చాల్లే చెప్పావ్! ఇన్నాళ్ళకు దొంగ బతుకుపోయి కాస్త స్వేచ్ఛ దొరికిందని మురిసిపోయాం. బాగా బుద్ధిచెప్పావ్!''

''ఏదో రసగంధం రాంగ్ సైడ్‌కు తప్పుతుందనుకుంటూ— రేపు వస్తాలే. గుడ్‌నైట్'' అన్నాడు గణపతి.

''గుడ్‌నైట్ గుడ్‌నైట్! వెరీ వెరీ బాడ్‌నైట్''

అని తలమీద చేతులు పెట్టుకుని చతికిలబడిపోయాడు.

''ఒరేయ్ అబ్బాయ్'' అని నాన్న పిలవడం విని, 'వస్తున్నా' అంటూ నిటారుగా లేచాడు రామం నెత్తికొట్టుకుంటూ—



తిరుపతి లో 3-6-90 న ఫణి కుమార్, 'ఆరెండుం హర్మ్యాలు' ఆవిష్కరణ సభ లో అజంతా, అద్దేపల్లి రామారావు, పురాణం, ఫణి కుమార్, అంకితం తీసుకున్న చి॥ సౌ॥ చిత్ర ఫణి కుమార్.